మూడ్రోజులు.. ఆగమాగం..

మూడ్రోజులుగా ఆగకుండా వర్షం కురుస్తుండటంతో ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.. కొన్ని కాలనీల్లో ఎటుచూసినా వరద నీరే కనిపించింది. రోడ్లు గోదారులయ్యాయి. వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణించారు. ద్విచక్రవాహనదారులైతే ఎక్కడ ఏ గుంతలో పడతామో ననే భయంతో ప్రయాణాలు సాగించారు. నాలాలు ఉప్పొంగి ప్రవహించడంతో పరివాహక ప్రాంతాల ప్రజలు భయాందోళన చెందారు. పలుచోట్ల ఇళ్లలోకి నీరు చేరింది. పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగి వైర్లపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. దీంతో వాహనాలు ముందుకు కదలలేక ట్రాఫిక్ జామ్ అయ్యింది. మాన్‌సూన్ సిబ్బంది ఎప్పటికప్పుడు వరద సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు.


వరంగల్ జాతీయ రహదారి చెంగిచెర్ల క్రాస్‌రోడ్డు వద్ద దుస్థితి


చిలుకానగర్‌లో సహాయక చర్యలు చేపట్టిన జీహెచ్‌ఎంసీ అధికారులు, కార్పొరేటర్ బన్నాల గీత


చర్లపల్లిలో సహాయక చర్యలను పరిశీలించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


మచ్చబొల్లారం ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు


సైనిక్‌పురిలో జలమయమైన రోడ్డు


నాచారం అంబేద్కర్ నగర్‌లో వరద


కాప్రా శ్రీరాంనగర్ కాలనీలో తెగిపడిన విద్యుత్ వైర్లు


అల్వాల్‌లో సహాయక చర్యలు


హస్తినాపురి కాలనీలో వరదను తొలగిస్తున్న మాన్‌సూన్ సిబ్బంది


మేడిపల్లి సాయినగర్ కాలనీలో..


రామంతాపూర్ ఇందిరానగర్‌లో కూలిన చెట్టు


ఆనంద్‌బాగ్‌లో కూలిన చెట్టు


మీర్జాల్‌గూడలో..

క్లుప్తంగా...

28న పాలీసెట్ స్పాట్ కౌన్సెలింగ్

రామంతాపూర్: పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సుల ప్రవేశాలకు ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వినయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలీసెట్ ఎంట్రన్స్‌లో అర్హత సాధించిన వారు టెన్త్ ఉత్తీర్ణులైన వారు ఈనెల 25 నుంచి 27 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. పాలీసెట్ ఎంట్రన్స్‌లో అర్హత సాధించిన వారికి అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

అభినందనలు



కుషాయిగూడ: రాచకొండ లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీగా నియమితులైన వెంకటరమణను గురువారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ నేత బోదాసు రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు బొకే అందజేసి ఘనంగా సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన కాంక్షించారు.

బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ ఎంబీసీ చైర్మన్‌గా రవీంద్రసాగర్



మల్లాపూర్: బీజేపీ ఉప్పల్ నియోజకవర్గ ఎంబీసీ చైర్మన్‌గా మల్లాపూర్ మల్లికార్జుననగర్ కాలనీకి చెందిన సంగిశెట్టి రవీంద్రసాగర్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ నియామక ఉత్తర్వులను అందజేశారు. అనంతరం రవీంద్రసాగర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

డీఈఈగా బాధ్యతలు స్వీకరించిన బాలమురళి


డీఈఈని సత్కరిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా బాలమురళి గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్‌గౌడ్, కొత్త శ్రీవిద్యాగౌడ్ సత్కరించారు.

కాప్రా సర్కిల్ ఇన్‌చార్జి డీసీగా శ్రీనివాస్


కాప్రా సర్కిల్ ఇన్‌చార్జి డీసీగా బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్

కాప్రా: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్‌గా బి.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డీసీగా విధులు నిర్వర్తించిన ఎస్.శంకర్ బేగంపేట్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు. ఆయన బదిలీతో ఖాళీగా ఉండటంతో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాస్‌కు కాప్రా సర్కిల్‌ను అదనపు బాధ్యతలు అప్పగించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో అదనపు బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్‌కు సర్కిల్ కార్యాలయంలోని వివిధ విభాగాల సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధికి ఆర్థిక చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న బీఎల్‌ఆర్ ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి

కుషాయిగూడ: ఓ నిరుపేద కుటుంబానికి బీఎల్‌ఆర్ ట్రస్టు అండగా నిలిచింది. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ ఇందిరానగర్ కాలనీకి చెందిన బాలకృష్ణ–లావణ్య దంపతుల ఉపాధికి ల్యాండ్రీ షాపు ఏర్పాటు చేసుకునేందుకు బీఎల్‌ఆర్ ట్రస్టు చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. గురువారం ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి వారికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. సామాజిక సేవాభావనతోనే బీఎల్‌ఆర్ పేదలకు చేయూత అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానికులు పూస రమేష్, హరినాథ్‌రెడ్డి, శ్రీను, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి


ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తూ..

హబ్సిగూడ: ఈసీఐఎల్ నుంచి మౌలాలి వైపు వెళ్లే దారిలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ ఎన్ఎఫ్‌సీ ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు గురువారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో రూప్‌చంద్, యూనియన్ అధ్యక్షుడు దేవకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్, జనరల్ సెక్రటరీ రతన్‌సింగ్, ఉపాధ్యక్షుడు కోటిబాబు, హనుమంతు, అసిస్టెంట్ సెక్రటరీ రాకేష్, రంగనాథరావు, యాకుబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్‌కుమార్, శ్రీనివాసులు, శ్రీశైలం, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉప్పల్ డీసీ శ్రీనివాసులు

జీహెచ్‌ఎంసీ ఉప్పల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు గురువారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ తదితరులు ఉన్నారు. అడిషనల్ డీసీపీ ఎస్.వెంకటరమణ కూడా ఎమ్మెల్యేను కలిశారు. బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, తదితరులు ఉన్నారు.


ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువులో కొనసాగుతున్న ఎస్ఎన్‌డీపీ పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితేనే బయటకు రావాలన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, డాక్టర్ బీవీ చారి, సోమిరెడ్డి, శివ, మహేందర్, నగేష్, విశాల్, రంజిత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యం వద్దు.. అండగా ఉంటాం..

కుషాయిగూడ: అనారోగ్యానికి గురైన చర్లపల్లి డివిజన్ ఐజీ కాలనీకి చెందిన వంశీకృష్ణను గురువారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పరామర్శించారు. ఏ మాత్రం అధైర్యం వద్దని చికిత్సకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు అండగా ఉంటానన్నారు. అలాగే గుండెపోటుతో మరణించిన కాప్రా యూజీడీ విభాగంలో పనిచేస్తున్న ఎల్లయ్య కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట బత్తుల శ్రీకాంత్‌యాదవ్ తదితరులు ఉన్నారు.


వంశీకృష్ణను పరామర్శిస్తున్న బొంతు శ్రీదేవి

బాధ్యతలు చేపట్టిన ఉప్పల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్



ఉప్పల్: బదిలీపై వచ్చిన ఉప్పల్ సర్కిల్ డీసీ బి.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆయనను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా ఇక్కడ పని చేసిన డీసీ అరుణ కుమారికి వీడ్కోలు పలుకుతూ సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ మూడేళ్లలో ఉప్పల్ ప్రజల ఎంతగానో ఆదరించారని సంతోషం వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసి సిబ్బంది, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తరుణ్‌గౌడ్


పొన్నం తరుణ్‌గౌడ్

బోడుప్పల్: బోడుప్పల్‌కు చెందిన పొన్నం తరుణ్‌గౌడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి పదవి రావడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీకి తనవంతు కృషి చేస్తానన్నారు.

అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి

మల్లాపూర్: భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సూచించారు. గురువారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ ఏఈ ప్రవంతి, శానిటేషన్ అధికారి దాస్‌తో వర్షంపై మాట్లాడారు. వర్షం నీరు నిలువకుండా వాటర్ స్టాగ్ పాయింట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని, చెత్తపేరుకు పోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రూ.10 కోట్లతో బ్రిడ్జి నిర్మించడం అభినందనీయం


నాచారం రాక్ గార్డెన్ పార్కును ప్రారంభిస్తున్న టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు తదితరులు

మల్లాపూర్: మల్లాపూర్ పారిశ్రామికవాడ నుంచి నాచారం పారిశ్రామికవాడకు వెళ్లే దారిలో సామాజిక బాధ్యతతో అరెంజన్ లైఫ్ సైన్సెస్ వారు రూ.10 కోట్లతో బ్రిడ్జిని నిర్మించడం అభినందనీయమని టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, ఎండీ ఈవీ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం నాచారం పారిశ్రామికవాడలో రూ.1.50 కోట్లతో ఏర్పాటు చేసిన నాచారం రాక్ గార్డెన్ పార్క్ బ్రిడ్జిని అరెంజన్ లైఫ్‌సైన్సెస్ సీఈవో మన్ని కంటిపూడితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ మాధవి, మధుసూదన్, శ్యాంసుందర్, కమిషనర్ ఉమా మహేశ్వర్, డీఈ అంజయ్య, ఎలక్ట్రానిక్ డీజీఎం శిల్పా, మేనేజర్ పురేందర్, మల్లాపూర్ ఐలా చైర్మన్ మహేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, నాచారం ఐలా చైర్మన్ మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి బాలరాజ్, అసోసియేషన్ అధ్యక్షుడు కరణ్‌రెడ్డి, వైస్ చైర్మన్ భూషణ్‌రావు, ఉప కార్యదర్శి హుస్సేనయ్య తదితరులు ఉన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం


కుషాయిగూడ పోలీసులు అరెస్టు చేసిన బీజేపీ నాయకులు


గోపాల్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకుంటున్న నాచారం పోలీసులు

కుషాయిగూడ: ప్రజాస్వామ్యబద్ధంగా డబుల్ ఇళ్ల పరిశీలనకు వెళ్లే బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మునుగంటి రాంప్రదీప్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డబుల్ ఇళ్ల పరిశీలన నేపథ్యంలో గురువారం కుషాయిగూడ పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు కూడా స్వేచ్ఛ లేకుండా చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారన్నారు. నిరంకుశంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉందన్నారు. అరెస్టయిన వారిలో బీజేపీ నాయకులు మర్రి మోహన్‌రెడ్డి, పోలాస రమేష్, బ్రహ్మచారి, నాదం, రమేష్‌యాదవ్, కొమ్ము నర్సింగ్‌రావు, లక్ష్మణ్‌గౌడ్, వెంకులు, చల్లా ప్రభాకర్, సందీప్‌యాదవ్, అనిల్, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, దేవా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్

మల్లాపూర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బాటసింగారం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సందర్శన నిమిత్తం చలో బాటసింగారం పిలవడంతో బీజేపీ నేతలను నాచారం పోలీసులు మల్లాపూర్, నాచారం డివిజన్‌కు చెందిన బీజేపీ నేతలను ముందుస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పాతగాని గోపాల్‌గౌడ్, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాష్, నవీన్‌గౌడ్, హనుమంత్, మల్లాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, యాదిరెడ్డి, నాని తదితరులున్నారు.

వరద సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్: భారీ వర్షానికి నాచారంలోని కార్తికేయ నగర్, అంబేద్కర్‌నగర్ కల్వర్టులు, పటేల్‌కుంట చెరువు వద్ద వరద సాఫీగా వెళ్లేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యవేక్షించారు. డీఈ రూప, ఏఈ లింగారావు, బీఆర్‌ఎస్ నేతలు కట్ట బుచ్చన్నగౌడ్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

